# 23వ వారము - సభ్యుల విభాగము

## నామామృతం

అది భౌతిక సంపదను చేకూరుస్తుంది.

అహార పదార్థముల కొరతను పవిత్రనామములను జపిస్తూ, సంకీర్తనా యజ్ఞమును ప్రచారము చేయడం ద్వారా ఎదుర్కొనగలము:

భూలోకమునకు అధిపతియైన పృథు : చాలా కాలము నిల్వ ఉన్నందువల్ల నాలో ఉన్న ఆహారదినుసులన్నీ క్షీణించినవి. కాబట్టి శాస్త్రములచే మరియు ఆచార్యులచే సూచింపబడిన ప్రామాణికమైన పద్ధతి ద్వారా ఈ దినుసులన్నింటిని సత్వరమే బయటకు తియ్యాలి.

ఆహార పదార్థముల కొరత ఏర్పడినప్పడు శాస్త్రములో సూచింపబడిన మరియు ఆచార్యులచే అంగీకరింపబడిన పద్ధతులను ప్రభుత్వము తప్పనిసరిగా అనుసరించాలి. అప్పడు తగినన్ని దినుసులు ఉత్పత్తి అయ్యి ఆహార కొరత మరియు కరువులను ఎదుర్కొనవచ్చును. భగవద్గీత యజ్ఞములను నిర్వహించమని సూచిస్తుంది. యజ్ఞములను నిర్వహించడం ద్వారా తగినన్ని మబ్బులు ఆకాశంలో చేరతాయి మరియు ఎప్పడైతే తగినన్ని మబ్బులు ఉన్నాయో అప్పడు తగినంత వర్షపాతము కూడా ఉంటుంది.

ఈ విధంగా వ్యవసాయపు విషయములు జాగ్రత్త వహింపబడుతున్నవి. తగినన్ని డినుసులు ఉత్పత్తి అయినప్పడు ప్రజలు ఆ దినుసులను తింటారు, మరియు ఆవులు, మేకలు మరియు ఇతర పెంపుడు జంతువులు గడ్డి, దినుసులను తింటాయి. ఈ అమరిక ప్రకారము మానవులు శాస్త్రములలో సూచించిన యజ్ఞములను తప్పనిసరిగా నిర్వహించాలి. ఆవిధంగా చేసినట్లైతే ఆహారము కొరత ఉండనే ఉండదు. కలియుగమున సూచింపబడిన ఒకే ఒక యజ్ఞము సంకీర్తనా యజ్ఞము.

ఈ శ్లోకమునందు రెండు ప్రధానమైన పదములు కలవు. "యోజన్స్" అనగా "అంగీకరింపబడిన పద్ధతి ద్వారా మరియు దృష్టేన" అనగా "పూర్వపు ఆచార్యులచే ఉదహరింపబడినట్లు". ట్రాక్టర్లు వంటి ఆధునిక యంత్రముల ద్వారా దినుసులను ఉత్పత్తి చేయవచ్చని ఎవరైనా సరే ఆలోచిస్తే అతను తప్పగా ఆలోచిస్తున్నట్ల. ట్రాక్టర్లను తీసుకుని ఎడారులకు వెళ్ళినా సరే దినుసులను ఉత్పత్తి చేయడం సాధ్యమవ్వదు. మనము ఏ పద్ధతినైనా అమలు చేయవచ్చును. తెలుసుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే యజ్ఞములను నిర్వహించకపోతే భూమి దినుసులను ఉత్పత్తి చేయడం ఆపివేస్తుంది. ఆ భక్తులు ఆహారపు ఉత్పత్తులను అనుభవిస్తున్నందు వల్ల యజ్ఞములను నిర్వహించుటకు ఆహార పదార్థములను నిర్వచేసిందని భూమి ఇప్పటికే వివరించినది. దినుసులను ఉత్పత్తి చేసేందుకు ఈ విధమైన ఆధ్యాత్మిక పద్ధతిని నాస్తికులు నమ్మకపోవచ్చు. వారు నమ్మినా నమ్మక పోయినా నిజం నిజమే. మనము యాంత్రిక పద్ధతుల ద్వారా స్వతంత్ర్యంగా దినుసులను ఉత్పత్తి చేయలేము. అనుమతించిన పద్ధతికి సంబంధించినంత వరకు శాస్త్రములలో చెప్పినట్లు ఈ కలియుగమున బుద్ధిమంతులైన వారు సంకీర్తనోద్యమమును

గ్రహించెదరు. ఆ విధంగా చేయడం వలన వారు బంగారు వర్ణ ఛాయగల దేవదేవుడైన చైతన్యుడిని పూజించెదరు. ఈయన ఎల్లప్పుడూ కృష్ణ చైతన్యోద్యమమును ప్రచారము చేయుటకై అతని రహస్య భక్తులతో పరివేష్ఠితుడై ఉండును. ఇంతకు ముందు శ్లోకములో మనము నేర్చుకొన్నట్లు కృష్ణ చైతన్యవంతుడు కాని వాడు దొంగగా పరిగణింపబడును. అతను భౌతికంగా చాలా అభివృద్ధి చెందిన వానిగా ఉన్నా సరే, దొంగ సౌకర్యవంతమైన స్థానములో ఉండలేడు. దొంగ దొంగే. అతను శిక్షార్హుడు. ప్రజలు కృష్ణ చైతన్యులు కాకపోవడం వలన వారు దొంగలుగా మారెను. తత్ఫలితంగా భౌతిక ప్రకృతి నియమముల ద్వారా వారు శిక్షింపబడుతున్నారు. మానవత్వపు సంస్థలను మరియు ఎన్నో విరాళాలలను విడుదల చేసినా సరే ఎవరూ కూడా దీనిని ఎదుర్కొనలేరు. ప్రపంచమంతటా ప్రజలు కృష్ణచైతన్యమును గ్రహిస్తే తప్ప ఆహారపు కొరతలు మరియు బాధలు ఉంటూనే ఉంటాయి.

## చర్చ - విషయ విభాగము

## ఆధ్యాత్మిక విద్య

పూజ్యులైన శ్రీ శ్రీ ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల వారు రచించిన "భగవద్గీత యథాతథం" నందు అధ్యాయం 4 శ్లోకము 12 నుండి గ్రహింపబడినది.

*కాంక్షన్తః కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః*
*క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా*

"మానవులు ఈ ప్రపంచమున కామ్యకర్మల ఫలమును కోరుచు, దేవతలను పూజింతురు. అట్టి వారు తమ కామ్యకర్మలకు తగిన ఫలమును ఈ ప్రపంచమునందే పొందుదురు."

ఈ లోకమునకు సంబంధించిన దైవములను గూర్చియు, దేవతలను గూర్చియు అపోహలు చాలా కలవు. మందబద్ధులైన వారు మహాపండితులుగా భావింపబడుచున్నను ఈ దేవతలనే పరమపురుషుని వివిధ రూపములుగా భావింతురు. నిజమునకు దేవతలు భగవంతుని వివిధ రూపములు కారు. వారు అతని భిన్నాంశములు మాత్రమే. భగవంతుడొక్కడే. కాని అంశములు మాత్రము అనేకములు. వేదములు "నిత్యో నిత్యానాం" భగవంతుడొక్కడే అని చెప్పుచున్నవి. "ఈశ్వరః పరమః కృష్ణః" పరమపురుషుడైన కృష్ణుడొక్కడే దేవతలకు ఈ లౌకిక ప్రపంచమును నిర్వహించుటకు తగిన శక్తులొసంగును. ఈ దేవతలందరును వివిధ పరిమాణములకు చెందిన లౌకిక శక్తులతో కూడిన జీవులు (నిత్యానామ్). నారాయణుడు, విష్ణువు లేక కృష్ణుడు అనబడు పరమపురుషునితో వారు సములు కాజాలరు. భగవంతుడును, దేవతలను సమాన ప్రమాణములోనే ఉన్నారని తలంచువాడు "పాషండుడు" లేక "నాస్తికుడు" అనబడును. దేవతలలో శ్రేష్ఠులైన బ్రహ్మ, శివుడు మొదలగువారు కూడ పరమపురుషునికి సాటిరారు. నిజమునకు, బ్రహ్మ, శివుడు మొదలగు దేవతలు భగవంతుని పూజించుచుందురు (శివవిరించినుతమ్). అయినను విచిత్రమయిన విషయమేమంటే కొందరు అజ్ఞానులు పలువురు మానవ నాయకులను లేక కొన్ని జంతురూపములను భగవంతుని అవతారమని పూజించుచుందురు. "ఇహ దేవతాః" అనగా లైకిక

ప్రపంచమునకు సంబంధించిన శక్తిమంతులైన మానవులు లేక దేవతలు అని అర్థము. కాని దేవాదిదేవుడైన నారాయణుడు, విష్ణువు లేక కృష్ణుడు ఈ ప్రపంచమునకు చెందినవాడు కాదు. అతడు లౌకిక సృష్టికి అతీతమైన ఆధ్యాత్మిక లోకమునకు చెందినవాడు. మాయావాదులకు నాయకుడయిన శంకరభగవత్పాదులు కూడ నారాయణుడు లేక కృష్ణుడు లౌకిక సృష్టికి అతీతుడని భావించును. అయినను, మూఢులైన మానవులు (హృతజ్ఞానాః) జ్ఞానశూన్యులై తాము సత్వర ఫలములను వాంఛించుటచే దేవతలను పూజింతురు. వారు ఫలములను పొందుదురు కాని అట్లు పొందబడిన ఫలములు తాత్కాలికములనియు మందబుద్ధులు కోరకుద్దేశింపబడిన పని అని ఎఱుంగరు. బుద్ధిమంతుడైన మానవుడు కృష్ణ చైతన్యమున ఉండుటచే అతనికి సత్వరమును, తాత్కాలికమైన లాభమునకు క్షుద్ర దేవతలను పూజింపవలసిన అక్కర లేదు. లౌకిక ప్రపంచమునకు సంబంధించిన దేవతలను, తద్భక్తులను, ఈ లౌకిక ప్రపంచ వినాశముతో తాము కూడ అదృశ్యులై పోవుదురు. దేవతలిచ్చు వరములు, లౌకికములును, క్షణభంగురములను అయియుండును. లౌకిక ప్రపంచములను, అందు నివసించువారును, దేవతలును వారి భక్తులను కూడ జగత్సముద్రమున బుద్బుదప్రాయులు. ఈ ప్రపంచమున మానవ సంఘము భూమి, కుటుంబము, భోగ్యవస్తు వైభవము అను లౌకిక సంపదను పొందవలెనని పిచ్చిగా కోరుచుండును, అట్టి క్షణిక వస్తువులను పొందుటకు మానవులు దేవతలను మానవ సంఘమున సమర్థులైన వారిని సేవించుచుందురు. ఒక రాజకీయ నాయకుని సేవించుటచే నొకడు మంత్రిత్వమును పొందగల్గినచో నతడు తానొక గొప్పవరమును పొందినట్లు భావించును. అందుచే వారందరును అట్టి తాత్కాలిక వరములను పొందుటకు నాయకులనబడు పెద్ద మనుష్యులకు సాష్టాంగ నమస్కారము లొనరించుచుందురు. వారు ఆ వరములను కూడ పొందుదురు. అట్టి అజ్ఞానులు లౌకిక జీవిత క్లేశములను పరిష్కరించుకొనుటకు కృష్ణ చైతన్యమునందాసక్తి చూపరు. వారికందరికిని ఇంద్రియ భోగానుభవమునందాసక్తి మెండు. అట్టి భోగమును కొంచమైనను పొందుటకు వారు దేవతలనబడు శక్తిమంతులైన జీవులచే నాకర్షింపబడుదురు. ప్రజలు కృష్ణ చైనత్యమునందరుదుగా నాసక్తి చూపుదురని ఈ శ్లోకము తెల్పుచున్నది. వారికి లౌకిక సౌఖ్యానుభవముపై నాసక్తి మెండు. అందుచే వారెవరో యొక శక్తిమంతుడైన దేవత నారాధింతురు.

నిత్య సౌఖ్యమునకై శాశ్వతమును, ఆనందకరమును అయిన భగవద్ధామమును పొందుటకై దివ్యప్రేమయుక్తమైన భగవత్సేవలో నిమగ్నుడై కృష్ణ చైతన్యముతో కూడియుండుట బుద్ధిమంతునికి చాలా ముఖ్యము. అటువంటి అద్భుతమైన ఫలితమును సాధించుట చాలా సులభము మరియు ఏవిధమైన అర్హత లేని పరమ దరిద్రునికి కూడ ప్రయత్నసాధ్యము. ఈ సందర్భమున కావలసిన ఒకే ఒక్క అర్హత భగవంతుని విశుద్ధ భక్తునిగా ఉండడం. మానవుడు ఎక్కడ ఉన్నాడు, ఎటువంటి వాడు అనుదానికి దీనితో సంబంధము లేదు. నిజమైన ప్రేమతో దేవదేవునికి పత్రమును గాని, స్వల్పజలమును గాని, ఫలమును గాని అర్పింపవచ్చును. భగవంతుడు దానిని సంతోషముతో అంగీకరించును. అందుచే చాల సులభమును విశ్వజనీనమును అగుటచే కృష్ణ చైతన్యమును పొందుటకెవ్వరికిని నిషేధము లేదు. ఈ సులభమైన మార్గముచే కృష్ణ చైతన్యమును పొంది శాశ్వత ఆనందజ్ఞానమయమైన సంపూర్ణ జీవితము కాంక్షింపని అజ్ఞానుడు ఎవడుండును?

**కనుగొనండి :**

1. సాధారణముగా ప్రజలు దేవతలను ఎందుకు పూజింతురు?
2. దేవతల స్థానమును గూర్చి సాధారణ అపోహ ఏమిటి?
3. దేవుడు ఎవరు? దేవతలకు మరియు దేవునికి గల సంబంధము ఏమిటి?

**అవగాహన :**

1. కృష్ణుని సర్వాధిపత్యమును చూపుటకు కొన్ని శాస్త్రాధారాలను తెల్పండి?
2. కృష్ణుడిని తప్ప ఇతరులను పూజించడం ఏవిధంగా మూర్ఖత్వము?
3. కృష్ణ చైతన్యులుగా ఉండడం వల్ల చేకూరే లాభాలు ఏమిటి?

**అనువర్తనము :**

1. మీరు వివిధ దేవతలను పూజిస్తూ ఉంటారా? కృష్ణ చైతన్యపు సూత్రాలను అంగీకరిస్తూ వారిని ఏవిధంగా గౌరవించాలో చర్చించండి.

## ప్రచారమే సర్వసారము

పూజ్యనీయులు ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల వారు.

అత్యంత గొప్ప సేవ ప్రచారము చేయడం : వైష్ణవుడు తను చేసే ప్రచారము వల్లనే గుర్తింపబడును.

"ఎవరైనా ఒక బద్ధ జీవిని లేదా ఖైదులో ఉన్న వ్యక్తిని విడుదల చేయిస్తే అతను కూడా దేవదేవునిచే భౌతిక బంధనము నుండి విముక్తుడు గావింపబడును."

**దేవదేవునికి అందివ్వగలిగే గొప్ప సేవ ఏమిటంటే బద్ధ జీవి బద్ధ జీవితము నుండి విముక్తుడయ్యేటట్లు ఆ జీవి హృదయములో భక్తియుక్త సేవను చొప్పించడానికి ప్రయత్నించడం.** వైష్ణవుడు తను చేసే ప్రచారము ద్వారా గుర్తింపబడును అని శ్రీల భక్తి వినోద ఠాకూర అనెను. అనగా తన యొక్క శాశ్వతమైన స్థితిని గూర్చి బద్ధ జీవుడిని ఒప్పించడం... దేవునికి సేవ చేయడం జీవుని యొక్క శాశ్వత స్థితి. కాబట్టి భౌతిక బంధనముల నుండి విడుదల అవడానికి ఒక జీవికి సహాయము చేయడం అంటే కృష్ణునికి శాశ్వత సేవకుడు అనే నిద్రాణమైయున్న అవగాహనను మేల్కొలపడం.

***చైతన్య చరితామృతము మధ్య లీల 20:6***